


బుధవారం । 6 । మార్చి । 2024 పేజీలు: 9

## భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కి నిధులు మంజూరు చేయండి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి, మార్చ్ 5(ప్రజా జ్యోతి ): సెక్రటేరియట్ లో పంచాయితీ రాజ్ %డ%రూరల్ డెవలప్ మెంట్ మంత్రి సీతక్క ని కలిసి పెండింగ్ లో వున్న,గ్రామీణ రోడ్ల నిర్మాణ,పనులకు కావలసిన నిధులను,త్వరితగతిన మంజూరు చేయాలని కోరిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఈ సందర్బంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ భువనగిరి,నియోజకవర్గానికి సంబందించిన,నిధులను మంజూరు,చేస్తానని మంత్రి సీతక్క తెలిపారని అన్నారు. అలాగే నిధులు మంజూరు విషయం లో వెంటనే స్పందించిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ప్రమాదంలో బీఆర్ఎస్ భవితవ్యం

లోక్‌సభ ఎన్నికల్లో గులాబీకి కష్టకాలం
రెండు స్థానాల్లోకే పరిమితం..?
వెల్లడించిన ఇండియా టీవీ సర్వే
లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ పార్టీ మనుగడే ప్రశ్నార్థకం
రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా బీజేపీ బలపడుతోంది
ఆంధ్రాలో వైసీపీ ఓటమి ఖాయం
జగన్.. కేసీఆర్‌ను ఫాలో అవుతున్నారు
ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 'హైదరాబాద్ డైలాగ్స్' డిబేట్‌లో స్ట్రాటజిస్ట్ పీకే

నిడమనూరు,మార్చి 05(ప్రజాజ్యోతి):వచ్చే పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని పీకే వ్యాఖ్యలకు బలం చేకూరుతుంది . ఇప్పటికే తెలుగు రాష్ట్రాల రాజకీయ పరిస్థితులపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో జరిగిన ఎక్స్ ప్రెస్ హైదరాబాద్ డైలాగ్స్ అనే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న పీకే.. అటు ఏపీ ఎన్నికలపై ఇటు తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి ప్రమాదంలో ఉంటుందంటూ వ్యాఖ్యానించారు. ఏపీలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డికి ఓటమి కాదని.. భారీ ఓటమి ఖాయమని చెప్పుకొచ్చారు. ఏపీ ఎన్నికల్లో తెలుగు దేశం. జనసేన కూటమి విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. తాజాగా ఇండియాటీవీ సర్వేలో కూడా బీఆర్ ఎస్ ఇబ్బందుల్లో పడుతుందనే విషయాన్ని స్పష్టం చేశాయి. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు కేవలం రెండు స్థానాలే దక్కుతాయని అంచనా వేసింది. బీజేపీ 5, కాంగ్రెస్ 9, ఎంఐఎం ఒక్క స్థానంలో విజయం సాధి స్తుందని సర్వే వివరాలను వెల్లడించింది.

**-బీఆర్ఎస్ కు కష్టం**

గత ఎన్నికల ముందు తెలంగాణాలో కేసీఆర్ కు, ఏపీలో జగన్ కు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అండగా వ్యవహరించారు. ఆ తర్వాత ఉన్నఫలంగా కేసీఆర్ తో దోస్తీ తెగింది. అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆయన బీఆర్ఎస్ కు దూరంగానే ఉన్నారు. కానీ, కొన్ని పరిస్థితుల్లో కేసీఆర్ కు సలహాలు ఇచ్చారనే ప్రచారం కూడా జరిగింది. అటు గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ వ్యవహరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మాత్రం జగన్ భారీ ఓటమి చవిచూస్తారని చెప్పటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. చదువుకున్న యువత ఉద్యోగాలు కోరుకుంటుందని..ఉచితాలు కాదని పీకే అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే తెలంగాణ రాజకీయాలపై కూడా పీకే ఆసక్తికర కామెంట్లు చేశారు. తానే బీఆర్ఎస్ కార్యకర్తను అయ్యి ఉంటే.. ప్రస్తుతం ఆ పార్టీ ఉన్న పరిస్థితి పై ఖచ్చితంగా ఆందోళన చెందేవాడినని చెప్పుకొచ్చారు. ఒకవేళ తెలంగాణలో బీజేపీ పుంజుకుంటే బీఆర్ఎస్ ఉనికి ప్రమాదంలో పడుతుందన్నారు.లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉనికి కష్టమేనని పీకే వెల్లడించారు.

**-జగన్ కేసీఆర్ ను ఫాలో అవుతున్నారు**

ఏపీలో వైసీపీ అధికారం కోల్పోతుందని చెప్పిన పీకే..ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో ఘోరపరాభవం ఎదురుకానుందని వెల్లడించారు. ఏపీ ప్రజలు ఉచిత పథకాల కన్నా అభివృద్ధికి పట్టం కడతారని బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావును, జగన్ ..మిగతా 2లో

## నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా రఘువీర్ రెడ్డి!



నిడమనూరు,మార్చి05 (ప్రజాజ్యోతి)ఃనల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా సీనియర్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు పీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. నల్గొండ పార్లమెంటు టికెట్ కోసం 9 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో జానారెడ్డి, ఆయన తనయుడు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి తనయుడు సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, పటేల్ రమేష్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూతురు శ్రీనిధి రెడ్డి, గుమ్ముల మోహన్ రెడ్డి, హుజూర్‌నగర్‌కు చెందిన నాగన్న, నర్సిరెడ్డి పార్లమెంట్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ టికెట్ కోసం ప్రధానంగా పోటీ జానారెడ్డితో పాటు తనయుడు రఘువీర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి మధ్య నెలకొంది. ఇదిలా ఉంటే పటేల్, రఘువీర్ ఇద్దరు కూడా సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. దీంతో పటేల్ రమేష్ రెడ్డికి కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీగా అవకాశం తప్పకుండా కల్పిస్తానని రేవంత్ రెడ్డి, జానారెడ్డి లు హామీ ..మిగతా 2లో

## నిబంధనలకు నీళ్లు..
## విచ్చలవిడిగా బోర్లు

**మలుకు నోచుకోని "వాల్టా" చట్టం.... అధికారుల నిర్లక్ష్యం**

**నోళ్లు తెరుచుకున్న బోరు గుంతలతో... పొంచి ఉన్న ప్రమాదం**





మిర్యాలగూడ, మార్చి 05, ( ప్రజా జ్యోతి ): సకాలంలో వర్షాలు పడక... ప్రాజెక్టులు, కుంటలు,చెరువులు అడుగంటిపోయి నీటి జాడలు కనుమరుగవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో.... అడుగంటిన భూగర్భ జలాలను ఎలాగైనా పైకి తీసుకురావాలని.... తమ పొలాలు, గొంతులు తడిస్తే చాలు అన్న స్వార్థంతో.... భవిష్యత్ తరాల అవసరాలు, రాబోయే ప్రమాదాలు మరిచిపోయి ప్రజలు .... ఎంత లోతైన తవ్వి గంగమ్మ తల్లిని పైకి తీసుకురావాలన్న తపనతో.... ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి పిచ్చలవిడిగా పుడమి తల్లి గుండెల్లో.... ఇనుప గుణపాలు దించుతున్నారు.....! అందరి శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన " వాల్టా చట్టం " అమలు ..మిగతా 2లో

# నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా రఘువీర్ రెడ్డి!

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చి నచ్చ చెప్పినట్లు సమాచారం. హామీ పట్ల సంతృప్తి చెందిన రమేష్ రెడ్డి రఘువీర్ రెడ్డికే టికెట్ కేటాయించాలని పార్టీకి ప్రతిపాదన చేసినట్లు సమాచారం.అంతేకాకుండా పార్లమెంటు పరిధిలో ఉన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కూడా రఘువీర్ పేరును ప్రతిపాదన చేసినట్లు సమాచారం. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, జానారెడ్డి, రఘువీర్‌తో కూడా సన్నిహిత సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. నాగార్జునసాగర్ మిర్యాలగూడ దేవరకొండ నియోజకవర్గాలలో కుందూరు కుటుంబానికి బలమైన క్యాడర్ ఉన్న విషయం అందరికీ తెలిసిందే. పార్లమెంటు పరిధిలో రఘువీర్ రెడ్డికి యూత్ ఫాలోయింగ్‌లో కూడా మంచి క్రేజ్ ఉంది.

**-2014నుంచి టికెట్ ఆశిస్తున్న రఘువీర్ రెడ్డి**

కుందూరు రఘువీర్ రెడ్డి తెలంగాణ ఏర్పడనాటి నుంచి అంటే 2014 నుంచి మిర్యాలగూడ శాసనసభ టికెట్ ఆశిస్తూ వస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు 2014లో నల్లమోతు భాస్కరరావుకు, 2018 లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు టికెట్ కేటాయించడంతో అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కోసం పనిచేశారు. గత డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో కూడా పార్టీ బిఎల్ఆర్‌కు టికెట్ కేటాయించడంతో అధిష్టానం నిర్ణయాన్ని కట్టుబడి ఉండి ఆయన గెలుపునకు పనిచేయడంతో పాటు ఆర్థికంగా కూడా జిల్లాలో కొంతమంది ఎమ్మెల్యేలకు సహకారం అందించిన విషయం బహిరంగ రహస్యమే.

**-గెలుపు కూడా ఖాయమే...**

నల్గొండ పార్లమెంటు పరిధిలో సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తప్ప, మిగతా ఆరు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా భారీ మెజార్టీతో విజయం సాధించారు.. మూడున్నర లక్షల మెజార్టీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి ఉంది. అంతేకాకుండా ఈ పార్లమెంటు పరిధిలోనే ఇద్దరు మంత్రులు ఉండడం కూడా గెలుపు అత్యంత సునాయసమని చెప్పొచ్చు.

# తేజ విద్యాలయను సందర్శించిన విజయవాడ పాఠశాల అసోసియేషన్ సభ్యులు

కోదాడ టౌన్ మార్చి 5( ప్రజా జ్యోతి): కొమరబండ తేజ విద్యాలయ పాఠశాలను విజయవాడ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం సందర్శించినారు. విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అసోసియేషన్నుంచి 39 మంది కరస్పాండెంట్స్ సందర్శించి పాఠశాల విద్యా బోధన, జాతీయస్థాయిలో విద్యాలయకు పేరొందిన విధానం గురించి తెలుసుకున్నారు. దేశ వ్యాపితంగా విద్యాబోధనలో వినూత్న విధానాలను అనుసరిస్తున్న 38 పాఠశాలను సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇన్ పబ్లిక్ సిస్టమ్స్ అనే సంస్థ జాబితా ప్రకటించింది. ఆ జాబితాలో తేజ విద్యాలయ చోటు సాధించడం జరిగింది. రెండు తెలుగురాష్ట్రాలలోజాతీయస్థాయిలో గుర్తింపు పొందిన పాఠశాలగా తేజ విద్యాలయ ఉంది.

తేజ విద్యాలయ అనుసరిస్తున్న నూతన విద్యా విధానాలను, ఒత్తిడి లేని చదువు, విద్యార్థులలో మానసిక దృఢత్వం కల్పించడం, దేశంలో ప్రత్యేక చారిత్రక ప్రదేశాలను సందర్శించడం, పాఠశాల పని దినాలను, ఉదయం మరియు మధ్యాహ్నం సత్సంగ్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జాతీయ, అంతర్జాతీయ విషయాలపై విద్యార్థులు విశ్లేషణ చేసే విధానాన్ని అసోసియేషన్ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఇష్టమైన గ్రంథాలయం , గణిత , తెలుగు ల్యాబ్‌లు , సైన్సు పరిశోధన కేంద్రాలను పరిశీలన చేశారు. రోజు వారి పాఠశాల బోధనలో వార్తా పత్రికలు చదవడం దాని మీద వారం వారం పరీక్ష రాయడం గురించి ఆసక్తి గా అడిగి తెలుసుకున్నారు. అనేక బోధన విషయాలను గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రటరీ చిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రెసిడెంట్ వెనిగళ్ల అమ్మాజి , అసోసియేషన్ సభ్యులు తేజ విద్యాలయ విధానాలు పిల్లలో సృజనాత్మకతను పెంచేవిగా ఉన్నాయని , ఈ సందర్భంగా తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డిని, అధ్యాపకులను ప్రత్యేక



# ప్రమాదంలో బీఆర్ఎస్ భవితవ్యం

మొదటి పేజీ తరువాయి...

ఫాలో అవుతున్నారని. తెలంగాణలో కేసీఆర్ కి ఎదురైన పరాభవమే ఆంధ్రలో జగన్ కూ ఎదురవుతుందని చెప్పారు. ఉచిత పథకాల ద్వారా ప్రజలకు డబ్బు పంచి ఎన్నికల్లో గెలుస్తామనుకోవడం మూర□త్వమని అన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి విజయం సాధించే అవకాశాలున్నాయన్నారు.

-తెలుగు రాష్ట్రాల్లో సంచలనం

పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉనికి కోల్పోతుందని, బీజేపీ బలపడుతుందని.. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ ఉనికి లేకుండా పోయే పరిస్థితి వస్తుందని పదే పదే చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. త్వరలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేప థ్యంలో.. తెలుగు రాష్ట్ర రాజకీయాలపై పీకే చేసిన కామెంట్లు పొలిటికల్ సర్కాల్స్ లో పెద్ద దుమారమే రేపుతున్నాయి. తెలంగాణ ఉద్యమం కోసం ఏర్పడి, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్రంలో ఉనికి లేకుండా పోయే పరిస్థితి వస్తుందని పీకే చెప్పడం ప్రకంపనలు సృష్టిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా.. లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగైపోతుందని పదే పదే ప్రస్తావించటం, ప్రస్తుతం పీకే కూడా అదేచెప్పడంతో గులాబీ శ్రేణుల్లో గుబులు రేపుతోంది.

-ఇటీవల ఇండియా టీవీ (సర్వే) ప్రకారం గెలిచే ఎంపీ స్థానాలు -కాంగ్రెస్ పార్టీ -9,బీజేపీ పార్టీ -5,బీఆర్ఎస్ పార్టీ-2, ఎంఐఎం పార్టీ-1.

# నిబంధనలకు నీళ్లు.. విచ్చలవిడిగా బోర్లు

మొదటి పేజీ తరువాయి...

చేయడంపై అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుండం తో.... విచ్చలవిడిగా బోర్లు వేస్తున్నారు.... నీళ్లు పడని బోర్లను కనీస జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడంతో...... నోళ్లు తెరుసుకున్న బోర్లు పసివాళ్ళ ప్రాణాలు మింగేసే మృత్యుకుహరాలుగా మారుతున్న వైనం ప్రస్తుతం అంతటా కనిపిస్తుంది..... ఈ నిర్లక్ష్యంపై ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతేభవిష్యత్తు అంధకారంగా మారడంతో పాటు....అనేక ప్రమాదాలకు కారణభూతంగా మారుతాయన్నడంలో... ఎలాంటి అతిశయోక్తి లేదు...!

భూగర్భ జలాలను, ప్రకృతి సంపదను కాపాడేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002లో నీరు భూమి వృక్షాల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిందే వాటర్, ల్యాండ్,ట్రీస్ యాక్ట్ (వాల్టా )గా చట్టాన్ని రూపొందించారు. బోరు బావులకు సంబంధించి అనేక నిబంధనలు తయారు చేశారు. వ్యవసాయ భూముల్లో కానీ, ఇళ్లలో కానీ బోరువేయాలనుకున్న వ్యక్తి ముందుగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి, సర్వే నెంబర్ ఆధారంగా రెవిన్యూ సిబ్బంది బోరు వేసే ప్రాంతాన్ని పరిశీలించి,ఆ అప్లికేషన్ ను భూగర్భ జల వనరుల శాఖకు బాదలాయిస్తారు . ఆ కార్యాలయం లోని టెక్నికల్ అధికారి సంబంధిత స్థలానికి చేరుకొని,సర్వే చేసి నీరు పడుతుందా లేదా అనే విషయాన్ని ధ్రువీకరిస్తారు. ఆ తర్వాతే బోరు వేసేందుకు అనుమతి లభిస్తుంది. ఒకవేళ బోరు బావిలో నీళ్లు పడకపోతే ఆబోరుబావి ని పూర్తిగా పూడ్చివేయాలి.గతంలో ఉన్న, లేదా కొత్తగా వేసే బోరు బావుల మధ్య 100 మీటర్ల దూరం ఖచ్చితంగా ఉండాలి. ఇంత పకడ్బందీగా వాల్టా చట్టాన్ని రూపొందించినప్పటికీ ప్రజలెవరు దానిని పట్టించుకోకపోగా, అమలు చేయాల్సిన అధికారులు సైతం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కొందరు, మామూళ్ల మత్తులో మరికొందరు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో విచ్చలవిడిగా బోరు బావులు వెలుస్తున్నాయి. నిబంధనలకు పాతర వేస్తూ ఎడాపెడా దగ్గర దగ్గర గా బోర్లు వేస్తుండటంతో ఉన్న కాస్త భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయి ఎవరికి ఉపయోగం లేకుండా, భవిష్యత్ తరాలను అంధకారం చేసే విధంగా బోరు బావులు త్రవ్వుతున్నారు. బోర్లు వేసే వాహనాల యజమానులు, మరికొందరు దళారులు గా మారి వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూనే ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండానే బోర్లు వేస్తున్నారు. శాస్త్రీయ పరిశోధన లేకుండా వేసే బోర్లు అనేకం నీళ్లు పడకుండా వృధాగా మారడంతో ప్రజల జేబులు గుల్ల కావడంతోపాటు, ఆపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, బోరు గుంతలను పూడ్చి వేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడంతో ప్రమాదాలకు నెలవుగా మారుతున్నాయి. గతంలో కూడా ఇలాంటి పరిస్థితి తాండవించి, విచ్చలవిడిగా వేసిన బోర్లలో చిక్కుకొని, అనేకమంది పసివారు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అందరికీ విధితమే, తిరిగి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు శ్రద్ధ పెట్టి వాల్టా చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, భవిష్యత్ తరాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్

**ప్రజా పాలన సేవా కేంద్రాలను అమల్లోకి తెచ్చి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలి**

**రాష్ట్ర ఎనర్జీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్ ఏ ఎం రిజ్వి**

**వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి**



నల్లగొండ మార్చి 05(ప్రజాజ్యోతి): ప్రజా పాలన లో భాగంగా స్వీకరించిన దరఖాస్తులలో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నంబర్, విద్యుత్తు వినియోగదారాల నంబర్ తదితర వివరాలను సరి చేసేందుకు" ప్రజా పాలన సేవా కేంద్రాలను" ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎనర్జీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్ ఏ ఎం రిజ్వి జిల్లా కలెక్టర్ తో కోరారు. మంగళవారం హైదరాబాదు నుండి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీ ల అమలులో భాగంగా ఇటీవల గృహ జ్యోతి పథకానికి, అలాగే ఏల్పిజి సిలిండర్ కి సంబంధించి గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ వినియోగదారుల యుఎస్సీ నెంబర్ల ను సారి చేయటం, అలాగే పొరపాటున సదరు నంబర్లు ఇవ్వని వారినుండి వాటిని సేకరించేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇదివరకే ఆదేశించడం జరిగిందని, ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ వార్డులలో వీటిని ఏర్పాటు చేసి సమాచారాన్ని సేకరిస్తున్న విషయాన్ని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు ఎల్పిజి గ్యాస్ నెంబర్, బ్యాంకు పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్, అలాగే ఆధార్ కార్డు, రేషన్ కార్డు నంబర్లు, ఎలక్ట్రిసిటీ బిల్ అన్ని వివరాలను ప్రజా పాలన సేవా కేంద్రాలలో సమర్పించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాలను అమల్లోకి తెచ్చి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. పౌరసరఫరాల కమిషనర్ డి ఎస్ చౌహన్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ అలీ, సి జి జి డిజి రాజేంద్ర నింజె తదితరులు ప్రజాపాలన సేవా కేంద్రాలపై పలు సూచనలు చేశారు. కాగా జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.



# క్రైస్తవులకు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**కాంగ్రెస్ నాయకులు,జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ రేఖల భద్రాద్రి**



నల్లగొండ మార్చి 05(ప్రజాజ్యోతి): ఉమ్మడి నల్గొండ జిల్లాలోని క్రైస్తవులకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఏఐసిఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రేకల భద్రాద్రి కోరారు. మంగళవారం నల్గొండ కలెక్టరేట్ సమీపంలో గల చర్చిలో పాస్టర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో క్రైస్తవులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా గెలిపించుకోవడం జరిగిందని తెలిపారు. నల్గొండ నియోజకవర్గంలో కూడా 16 వేల మంది క్రైస్తవులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అండగా ఉండి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్టియన్లకు రాష్ట్రంలో ఒక ఎమ్మెల్సీ, రాజ్యసభ , రెండు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులను ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో క్రిస్టియన్లకు ఒక రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా క్రిస్టియన్లకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికలలో కూడా క్రిస్టియన్లంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయిలో గ్రంథాలయ పరిషత్ చైర్మన్ తనకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పలుమార్లు కలిసినందున ఆయన చొరవ తీసుకోవాలని కోరారు. క్రిస్టియన్లకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం వలన క్రిస్టియన్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ రేఖల భద్రాద్రికి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని కోరుతూ చర్చిలో పాస్టర్లంతా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పాస్టర్లు, దైవ సేవకులు కట్ట మోసయ్య, జాన్ బాబు, మధుసూదన్, శేషయ్య, కె.యో వెల్, సామెల్, రమేష్, మిషక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సోలార్ విద్యుత్తు పథకాన్ని వినియోగించుకోవాలి

**దేశవ్యాప్తంగా సోలార్ రూఫ్ టాప్ పథకం అమలు - పోస్ట్ ఆఫీస్ లలో రిజిస్ట్రేషన్**

పెన్ పహాడ్ మండలం మార్చి 5(ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా నూతనముగా సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తపాలా శాఖ సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ అధికారి గొని సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లాపరిధిలో గల ప్రతి గ్రామ పోస్ట్ఆఫీసుల యందు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్: ముఫ్త్ బిజిలి యోజన పథకం రిజిస్ట్రేషన్లను ప్రారంభించామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోటి ఇండ్లకు సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లను నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ పథకానికి పోస్ట్ ఆఫీస్ అధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకంకు రూ.1.80 లక్షలు కాగా ఇందులో రూ 78 వేలు సబ్సిడీ ఉంటుందని చెప్పారు. ఆసక్తిగల వినియోగదారులు పోస్టల్ సిబ్బందికి తమ వివరాలు అందిస్తే వారు ఆన్ లైన్లో నమోదు చేస్తారని వివరించారు. ఆన్ లైన్లో నమోదు అయ్యాక అర్హులైన వారి ఇంటిపైన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారని ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు మీ గ్రామ పోస్ట్ ఆఫీసు నందు సంప్రదించగలరని తెలిపారు. వీరి వెంట పెన్ పహాడ్ గ్రామ పోస్ట్ మాస్టర్ కోటేశ్వరరావు ఉన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు



చిట్యాల మార్చి 05(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. 32 మంది విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, నాయకులుగా, ఉన్నతాధికారులుగా తమ పాత్రలను పోషించారు. ప్రత్యేక అలంకరణలో విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పాఠశాల బాధ్యతలు నిర్వర్తించారు. నాయకులు, ఉన్నతాధికారులుగా పాత్రలకు తగినట్లుగా అనుకరించిన విధానం ముచ్చట గొలిపింది. ప్రిన్సిపాల్ గా రొండి చైతన్యశ్రీ, జిల్లా కలెక్టర్ గా బొమ్మగోని ప్రత్యూష, విద్యాశాఖ మంత్రిగా మామిడి క్రితిక్ష, జెడ్పి చైర్పర్సన్ గా బాగం మహాలక్ష్మి, జిల్లా విద్యాధికారిగా ఆవుల వంశీ, జిల్లా ఉపవిద్యాధికారిగా రొండి సబిత, మండల విద్యాధికారిగా రూపని ప్రసన్నలతో పాటు ఉపాధ్యాయులుగా ఆనంది, విన్ని, ఇందు, వర్షిత, విద్యశ్రీ, అలేఖ్య, శివమణి, మణికుమార్, శివసాయి, మల్లికార్జున్, విశ్వసాయి, జ్యోతి, శ్రీనాద్, సుప్రీత్, మత్స్యగిరి, శైబాజ్, రిశాకుమారి, రిషిక, నర్సింహా స్వామి, ప్రణీత్, శశికుమార్ లు వ్యవహరించారు. విద్యార్థులు తమలోని నాయకత్వ లక్షణాలు ప్రదర్శించడానికి చక్కని వేదికగా ఈకార్యక్రమాన్ని ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు. విద్యార్థులు వారి అనుభవాలను పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచుకున్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ అభినందించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవంలో ఏ వృత్తిని అయితే విద్యార్థులు నిర్వహించారో దానిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు వస్తాయని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, బొడిగె రాణి, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, కోనేటి యాదగిరి, మునుకుంట్ల స్వాతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి... గుత్త సుఖేందర్ రెడ్డి

**-వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం...**
**రవీంద్ర కుమార్ నాయక్...**



చందంపేట,మార్చి 05(ప్రజా జ్యోతి ): వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ లు అన్నారు.మంగళవారం చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య కుమారుడు వెంకటేష్, తల్లి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వైద్యులు, లయన్స్ క్లబ్ వారు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం నిర్మాణంకు రూ 50 వేల విరాళం

**చిలుకూరు కవిత జూనియర్ కళాశాల వద్ద నిర్మిస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నిర్మాణంకు విరాళం అందజేస్తున్న దాత బొడ్డుపల్లి వెంకటాచారి, రజిత**



చిలుకూరు : మార్చి 5 (ప్రజాజ్యోతి) :చిలుకూరు గ్రామ పరిధిలోని కవిత జూనియర్ కళాశాల వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నిర్మాణంకు డోర్నకల్ మండలం కు చెందిన మలకపల్లి గ్రామం కు చెందిన బొడ్డుపల్లి వెంకట చారి, రజిత దంపతులు మంగళవారం రూ 50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పీఠాధిపతి పమ్మి బ్రహ్మయ్య చారి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం దేవాలయ ఆవరణంలో దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ఉపాధ్యక్షులు పిచ్చయ్య చారి, సభ్యులు ఉపేంద్ర చారి, పోతులూరి చారి, పరిపూర్ణ చారి, నాగ బ్రహ్మచారి, వేణు, పవన్ తదితరులు పాల్గొన్నారు



# జిపిహెచ్ఎస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**విద్యార్థులు వ్యాసరచనతో మేదోశక్తి పెంచుకోవాలి.**
**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 05(ప్రజాజ్యోతి):విద్యార్థులు వ్యాసరచనాలతో మేదో శక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.సూర్యాపేట జిల్లాలో ఆర్.బి.ఐ లిట్రాసి వీక్ నిర్వహణ చేపట్టిన సందర్భంగా నిర్వహించిన కాంపిటీషన్ ద్వారా వివిధ క్యాటగిరీల్లో గెలుపొంది మొదటి బహుమతులు పొందిన జిపిహెచ్ఎస్ ఆత్మకూరు ఎస్ నుండి 10 వ తరగతి చదువుతున్న జే.మౌనిక,తెలంగాణ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న పి.శ్రీహర్షిత,ఏ.శ్రీధర్ లకు మంగళ వారం తన చాంబర్ లో రూ. 2000/-క్యాష్ ప్రైజ్ చెక్కులను విద్యార్థులకు అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్.బి.ఐ నిర్వహించిన ఫైనాన్సిల్ లిట్రాసి వీక్ సందర్భంగా నిర్వహించిన వివిధ కాంపిటేషన్స్ లలో గెలుపొంది రాష్ట్ర స్థాయి లో నిర్వహించే కాంపిటేషన్స్ కు ఎంపిక కావడం సంతోషాదయకమని,విద్యార్థులకు విలువలుకుడిన విద్యతో పాటు వివిధ రకాల కాంపిటీషన్ లలో పాల్గొని జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు అందించాలని ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. బాపూజీ,డి.ఏ.ఓ అశోక్, ప్రిన్సిపాల్ శంకర్ నాయక్,హెచ్.ఎం. డి.శంకర్,ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ జనార్దన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ వద్దు

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**
**ఆర్డీఓతో కలిసివాడపల్లిలో మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన**



దామరచర్ల, మార్చి 05, ( ప్రజా జ్యోతి): ఈనెల 8న జరగనున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ )అన్నారు. మంగళవారం మండలంలోని వాడపల్లిలో గల ప్రసిద్ధ సంగమ క్షేత్రం శ్రీ మీనాక్షి అగస్టేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి మహొూత్సవ వేడుకల ఏర్పాట్లను మిర్యాలగూడ ఆర్డీఓ బి. చెన్నయ్య తో కలిసి పరిశీలించారు. ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున విచ్చేయు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆలయ కమిటీ ని,అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో నదిలో నీళ్లు లోనికి వెళ్లిన పరిస్థితుల్లో నది ఒడ్డుపై ఏర్పాటుచేసిన షవర్లను పరిశీలించారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు చలువ పందిళ్లు, కార్పెట్లు ఏర్పాటు చేయాలని, మహిళల కొరకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి గదులు ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను మోహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొందూటి సిద్దయ్య, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ పొదిల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు ఎల్ వి సత్యనారాయణ, దేవుండ్ల సుబ్బయ్య, దుర్గాప్రసాద్, ఆనంద్,గాలం వెంకన్న యాదవ్, బత్తుల శ్రీనివాస్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి బిడ్డకు పెద్ద గౌరవం

**గురుకుల ఉపాధ్యాయురాలిగా జోగు నిర్మల..**

తిరుమలగిరి మార్చి 5 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గురుకుల నియామకాలలో ఆమె పడిన కష్టం విజయాన్ని వరించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపే దిశగా చేపట్టిన గురుకుల నియామకాలలో టిజిటి తెలుగు ఉపాధ్యాయురాలిగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన జోగు నిర్మల,వైఫ్ఆఫ్ వెంకట నరసయ్య తన ప్రతిభను మెచ్చిన ప్రభుత్వం, సోమవారం ఎల్బీ స్టేడియంలో జోగు నిర్మలకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## పథకాలు అమలులో రేషన్ కార్డు ముడిపెట్టడం తగదు

**రేషన్ కార్డు లేని పేదలందరికీ వెంటనే ఇవ్వాలి**
**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**




భూదాన్ పోచంపల్లి, మార్చ్ 05 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వము ప్రతి పథకము అమలులో రేషన్ కార్డు ముడిపెట్టడం తగదు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ అన్నారు. మంగళవారం రోజున పోచంపల్లి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శివర్గ సమావేశంలో నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ పంటకు సంబంధించిన రైతుబంధు అందరికీ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం స్వాగతిస్తున్నామని దీనితో ప్రజలకు, పేదలకు జీవనోపాధికి ఉపయోగపడుతుందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కొన్ని మండలాల్లో కరువు తీవ్రంగా ముందుకు వస్తున్న పరిస్థితి ఉన్నదని అక్కడక్కడ పంట పొలాలు కూడా వెండి పోతున్నాయని వాటన్నింటినీ ప్రభుత్వ అధికారులు అంచనా వేసి వారికి నష్టపరిహారం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 7న సదరం స్లాట్ బుకింగ్

సూర్యాపేట కలెక్టరేట్, మార్చి 05(ప్రజాజ్యోతి):మార్చి నెలలో నిర్వహించే సదరం క్యాంపులకు మార్చి 7 న ఆన్ లైన్ బుకింగ్స్ విడుదల చేసినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన రాజు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 7న స్మార్ట్ బుక్ అయినవారికి మార్చి 13,21,27 తేదీలలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు.**




ఆలేరు, మార్చి 5, (ప్రజాజ్యోతి): రానున్న వార్షిక పరీక్షలలో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గత నెలలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులు నిర్వహించగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మంగళవారం ఆలేరు పట్టణంలోని ఏకశిల పాఠశాలలో మండల కార్యదర్శి కాసుల నరేష్ అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చైతన్యవంతంతో జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల జీవిత గమనాన్ని రానున్న వార్షిక ఫలితాలు నిర్దేశిస్తాయని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని పై చదువుల కోసం ముందుకు వెళ్లాలని, కష్టంతో కాక ఇష్టంతో చదవాలని భవిష్యత్తులో మరిన్ని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఆధ్వర్యంలో పిల్లలను దాగి ఉన్న సృజనాత్మక టాలెంటును ఈ టాలెంట్ టెస్ట్ ద్వారా వెలికి తీయడమే తమ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అగ్రభాగన నిలవాలని ఎస్ఎఫ్ఐ గుర్తు చేస్తూ వార్షిక పరీక్షల కుప్ సిద్ధం చేయడం కోసమే ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. హాలో విద్యార్థులు చిన్నతనంలో చెడు అలవాట్లకు బానిస కావద్దని, మంచి చెడులను అర్థం చేసుకోవాలని, చిన్న వాటికే మనస్థాపం చెందవద్దని, మంచి ఆలోచనతో అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థిలకు తెలియజేశారు. హాలో హాలో విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలపై నుంచి ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ డివిజన్ నాయకులు ధూపటి వెంకటేష్, కందుల నాగరాజు, కంతి విక్రమ్, కాముని ప్రణయ్, వైస్ ప్రిన్సిపాల్ నాఫిస్ ఉన్నిసా, ఏకశిల వంశిధర్, మహేష్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఎలక్ట్రానిక్ మీడియా అండగా ఉంటుంది...

**వృత్తిరీత్యా జర్నలిస్టులు తగిన జాగ్రత్తలు పాటించాలి...**
**ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు**



కోదాడ రూరల్ మార్చి 5 (ప్రజా జ్యోతి ): జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అండగా ఉంటుందని ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ నజీర్ కు వైద్యులు అందిస్తున్న చికిత్సపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వృత్తిలో భాగంగా ద్విచక్ర వాహనాలపై జర్నలిస్టుల ప్రయాణం చేసే క్రమంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా ఎండ తీవ్రతను గమనించి రిపోర్టింగ్ కి వెళ్లాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో.. గౌరవ అధ్యక్షులు పూర్ణ చందర్ రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, గాంధీ, జిల్లా నాయకులు శ్రీకాంత్, కోశాధికారి శేఖర్,సునీల్,నజీర్,నజీర్, అత్తర్ ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**మూడవత్ మంగ్య నాయక్**
**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు**

దేవరకొండ మార్చి 5 ప్రజా జ్యోతి: నేడు దేవరకొండ పట్టణంలో పిపిఆర్ కన్వెన్షన్ హాల్ నందు దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం గలదు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి విచ్చేయుచున్నారు. కావున కొండమల్లెపల్లి మండలం నుండి గ్రామ స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సకాలంలో పాల్గొని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడావత్ మంగ్య నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.



## భువనగిరి ఎంపీ టికెట్ చామల కిరణ్ కుమార్ రెడ్డికి కేటాయించాలి

**మారిశెట్టి మల్లేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు**



అడ్డగూడూరు మార్చి 5 ప్రజా జ్యోతి న్యూస్ ః: భువనగిరి ఎంపీ టికెట్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి మల్లేష్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు ఈ మేరకు సెల్ఫీ వీడియో ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ సోషల్ మీడియాలో అప్లోడ్ చేశారు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ అధిష్టానం ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ ఈ ప్రాంత వాసిగా కార్యకర్తలకు అండగా ఉంటున్నారని అన్నారు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో కీలకంగా పనిచేశారని అన్నారు. యువకులు, విజ్ఞానవంతులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇస్తే జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గర్ల ఆశీస్సులతో తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు వేసి భువనగిరి పార్లమెంటు స్థానాన్ని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తోపాటు అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

## నిషేధిత స్థలాల క్రమబద్ధీకరణ ప్రారంభం

**తహసిల్దార్ హరిబాబు**




మిర్యాలగూడ,మార్చి05,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలో నిషేధిత స్థలాల క్రమబద్ధికరణ ప్రక్రియ ఆదివారం నుండి ప్రారంభించామని తహసీల్దార్ ఎన్.హరిబాబు తెలిపారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల వ్యవసాయ భూములు,వ్యవసాయేతర భూములను కొన్నింటిని ధరణిలో నిషేధిత భూములుగా పేర్కొన్నారు. దీంతో ఆ భూములు అమ్మేందుకు గానీ,కొనుగోలు చేయడం,నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. 2020 జనవరి నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిషేధం ఎత్తి వేయాలని ఆన్లైన్లో అనేక మంది దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ మండలంలో సుమారు 1,496 మంది బాధితులు దరఖాస్తు చేసుకున్నారని తహసీల్దార్ తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అట్టి భూములపై కీలక ప్రకటన చేయడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం నుండి దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని ఆరుగురు సిబ్బంది చేస్తున్నారని తెలిపారు. దరఖాస్తు దారులకు ఫోన్ చేసి పిలిపించి వారి వద్ద ఉన్న ఒరిజినల్ పత్రాలను పరిశీలన జరుపుతున్నామన్నారు. అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నట్లయితే, ప్రభుత్వ నిబంధనలమేర, భూమి మార్కెట్ విలువను బట్టి మండల, డివిజన్, కలెక్టర్ స్థాయిలో నిషేధిత అనే విషయాన్ని ధరణి నుండి తొలగిస్తారని తెలిపారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీతా కార్మికుడికి గాయాలు

పాలకవీడు, మార్చి5(ప్రజా జ్యోతి ): ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయలయ్యాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామానికి చెందిన అంతటి శంకరయ్య గౌడ్ (65) రోజు వారి పనిలో భాగంగా ఆదివారం రోజున తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# రాచకొండలో రైతులపై అటవీ శాఖ అధికారుల వేధింపులు ఆపాలి

**టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ డిమాండ్**

**రాచకొండలో ఎండిన పంటలను పరిశీలించిన తెలుగుదేశం బృందం**



సంస్థాన్ నారాయణపురం, మార్చి 05, (ప్రజాజ్యోతి) : రాచకొండలో సాగు చేసుకుంటున్న రైతులపై అటవీశాఖ అధికారుల వేధింపులు ఆపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండలో అటవీ శాఖ అధికారుల మూలంగా ఎండిపోయిన వరి పంటలను తెలుగుదేశం బృందం జక్కలి ఐలయ్య యాదవ్ నాయకత్వంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా రాచకొండ భూములపై ఆధారపడి వేలాది మంది గిరిజన, బడుగు, బలహీనవర్గాల కు చెందిన పేదలు జీవిస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులపై అటవీ శాఖ అధికారుల వేధింపులు కొనసాగుతున్నాయని విమర్శించారు. గత కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభుత్వాలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలను పంపిణీ చేశాయని గుర్తు చేశారు. రాళ్లు రప్పలతో నిండిన బీడు భూములను కష్టపడి సాగు భూములుగా మార్చుకున్నారని తెలిపారు. బోర్లు వేసుకొని మోటార్ల నీటితో పంటలను పండిస్తున్నారన్నారు. ఇటీవల భూగర్భ జలాలు పడిపోవడంతో పంటలకు సాగునీరు సరిపోవడం లేదని వివరించారు. కొత్తగా బోర్లు వేసేందుకు రైతులు ప్రయత్నిస్తే అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సాగు చేసుకుంటున్న భూములన్ని అటవీ శాఖకు చెందినవేనని ఇక్కడ పంటలు వేయవద్దని రైతులను వేధిస్తున్నట్లు ఐలయ్య యాదవ్ ఆరోపించారు. ధరణి పోర్టల్ వల్లనే పాత పట్టా పాస్ పుస్తకాల కు బదులు కొత్త బుక్కులు రాలేదని తెలిపారు. దీనిని సాకుగా తీసుకొని అటవీ అధికారులు రైతులను వేధిస్తున్నట్లు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో పోడుపట్టాలిస్తామంటే 1800 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా కేవలం 68 మందికి మాత్రమే అప్పటి ప్రభుత్వం పట్టాలి ఇచ్చిందని ఆరోపించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లనే నేడు రైతులందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రైతులపై కక్ష సాధింపు చర్యలు ఆపి భూములపై పూర్తి హక్కులు కల్పించాలని కోరారు. ఎండిపోతున్న పంటలను కాపాడడానికి రైతులు బోర్లు వేసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే రైతులు పెట్టిన పెట్టుబడులతో పాటు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రాచకొండ రైతుల భూ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తెలుగుదేశం పార్టీ రైతుల పక్షాన నిలబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, ఉపాధ్యక్షుడు ముత్యాల విజయకుమార్, కొలను వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లబోతు భారతమ్మ ,నాయకులు నెట్టు శ్రీకాంత్, గోపరాజు బిక్షం, వలిగొండ మాధవ్, వావిళ్ళ సత్తయ్య, నల్లబోతు నరసింహ, నల్లబోతు యాదయ్య, రఘు, లాలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణా టిప్పర్ల పట్టివేత



చింతలపాలెం మార్చి 5 (ప్రజా జ్యోతి) :- అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను సోమవారం అర్ధరాత్రి పట్టుకొని జరిమానా విధించినట్లు చింతలపాలెం తహశీల్దారు తుమ్మల సురేందర్ రెడ్డి తెలిపారు. గత కొంతకాలంగా ప్రజా ప్రతినిధుల అండతో అక్రమ మట్టి దందా జరుగుతున్న సంగతి విదితమే, ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, పోలీసు సిబ్బందితో కలిసి దాడిచేసి రెండు టిప్పర్ల ను పట్టుకొని మొదటి హెచ్చరికగా ఒక్కొక్క టిప్పర్ కు పది వేల జరిమానా విధించినట్లు తహశీల్దారు తుమ్మల సురేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రీడ్ ఇ ఇకివినతి పత్రం అందజేత



నార్కట్ పల్లి మార్చి 5( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అక్కెనపల్లి గ్రామం సర్వే నెంబర్ 941/1 లో గల నూతన కాలనీకి మిషన్ భగీరథ మంచినీళ్ల సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య నల్గొండ మిషన్ భగీరథగ్రీడ్ఈఈకి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే ఇండ్లు నిర్మించుకున్న వారు మంచినీళ్ల సౌకర్యం లేక, ఇళ్ల నిర్మాణం జరగడం లేదని, ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కడారి శ్రీనివాస్ యాదవ్, కొమ్ము వంశీ చందర్, గుడిసె దశరథ, కొమ్ము వెంకన్న పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



తిరుమలగిరి మార్చ్ 5 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతరం లోని బిక్కేరు వాగు నుండి కొడకండ్ల మండలానికి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను ఏ ఎస్ ఐ జి నికోలస్ నెల్లిబండ తండా శివారులో పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి .. చెన్నారెడ్డికి వినతి



చౌటుప్పల్, మార్చి 5 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చెన్నారెడ్డిని తెలంగాణ మాజీ సర్పంచులు మర్యాదకపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లో చెన్న రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ బంగారం తాకట్టు పెట్టి, అప్పులు చేసి గ్రామాలలో పనులు చేశామని తెలిపారు. బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. చెన్నారెడ్డి సానుకూలంగా స్పందించి,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు సూర్వి యాదయ్య ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి,జవహర్లాల్,తిరుపతి,సుభాష్,రాజారాం, చంద్రమౌళి,మధుసూదన్ రెడ్డి,ప్రభాకర్, పద్మా రెడ్డి, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 05(ప్రజాజ్యోతి):మైనార్టీ గురుకుల పాఠశాలలో అవుట్సోర్సింగ్ పద్ధతిన నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ అధికారి కే జగదీశ్వర్ రెడ్డి మంగళవారం నాడొక ప్రకటనలో తెలిపారు. హుజూర్నగర్ మైనారిటీ పాఠశాల కళాశాలలో ప్లంబర్ కం ఎలక్ట్రిషన్ ఒకటి,హౌస్ కీపింగ్ ఒకటి,తుంగతుర్తి పాఠశాలలో స్టాఫ్ నర్స్ ఒకటి పోస్టులు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు మార్చి 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రూరల్ ఎస్ఐపై వేటు


**అవినీతి ఆరోపణలపై ఎస్పీ ఆఫీస్ కు అటాచ్ చేస్తూ ఆదేశాలు**

మిర్యాలగూడ, మార్చి 05, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ రూరల్ ఎస్సై గోపతి సతీష్ వ్యవహార శైలి పై ఉన్నతాధికారులు వేటు వేశారు. ఇటీవల పలు కేసుల్లో అవినీతికి పాల్పడ్డాడు అంటూ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు అందడంతో విచారణ చేపట్టిన అధికారులు నివేదికలు అందజేయడంతో, సతీష్ ను జిల్లా కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఎస్.పి.చందనా దీప్తి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జనవరి 28న రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ పై అతి తక్కువ వ్యవధిలో వేటు పడడం గమనార్హం.

## ఎల్ఓసిని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 05 (ప్రజాజ్యోతి): పేద ప్రజలు ఆపదలో ఎల్ఓసిని సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దంతుర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోదాసు ఈదయ్య తల్లి బోదాసు అంజమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం అందించిన 2,25,000 ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ కుమార్ యాదవ్ ఉప సర్పంచ్ శీను సిద్ధగోని మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.



## నిరుపేద మహిళలను లక్షాదికారులను చేయడమే లక్ష్యం

**చిలుకూరు మండల సమాఖ్య కార్యాలయంలో మాట్లాడుతున్న డీపీఎంలు లక్ష్మీనారాయణ, ఆంజనేయులు**



చిలుకూరు : మార్చి 5 (ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం డీపీఎంలో లక్ష్మీనారాయణ, ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల సమాఖ్య కార్యాలయంలో చిలుకూరు, హుజూర్నగర్ మండల వివోఏలకు లఖ్ పతి దీదీ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. మహిళలకు మహిళా సంఘాల ద్వారా లోన్లు ఇస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకొని సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సంఘాల ద్వారా తీసుకొన్న రుణాలను సకాలంలో చెల్లించి సబ్సిడీలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లఖ్ పతి దీది ట్రైన ర్ గుండాల సైదయ్య, ఏపీఎం రెమిడాల దుర్గాప్రసాద్, సీసీ స్వరూప, మల్లేష్, కందుకూరి గురుమూర్తి, స్వరూప, పరిమళ, కోటేశ్వరరావు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మునుగోడు మార్చి05(ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టర్ హరిచందన మునుగోడు మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు, మండల రెవెన్యూ అధికారి నరేందర్ ని ఈనెల తొమ్మిదిన ముగియనున్న ధరణిపోర్టల్ కు సంబంధించిన దరఖాస్తులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచన చేశారు. తదనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కానున్న పోలింగ్ బూతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ాంవెన్యూ డివిజన్ అధికారి డి.సుబ్రహ్మణ్యం,డిప్యూటీ తహసిల్దార్ ఎన్.నరేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ హెల్త్ మిషన్‌లో దరఖాస్తులు 2578

**జిల్లా వైద్య శాఖ అధికారి కోటాచలం**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 05(ప్రజాజ్యోతి):ఇటీవల సూర్యాపేట జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ కింద వైద్య శాఖలో ఖాళీగా ఉన్న వివిధ రకాల పోస్టులకు అర్హులైన అభ్యర్థులను దరఖాస్తులో ఆహ్వానించగా సోమవారం సాయంత్రం వరకు 2578 దరఖాస్తులు అందినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం మంగళవారం నాడొక ప్రకటన లో తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నాలుగు పోస్టులకు గాను 17 మంది,స్టాఫ్ నర్స్ 11 పోస్టులకు గాను 1431,డిడిఎం 2 పోస్టులకు గాను 63,ఫార్మసిస్ట్ నాలుగు పోస్టులకు గాను 440,టిబిహెచ్ వి ఒక్క పోస్టుకు గాను 71 మంది,ఏఎన్ఎం రెండు పోస్టులకు గాను 338,రేడియోగ్రాఫర్ రెండు పోస్టులకు గాను 48,క్వాలిటీ మేనేజర్ రెండు పోస్టులకు గాని 31, సపోర్టింగ్ స్టాప్ ఒక పోస్టుకు 139,డి క్యు ఏ ఎం పోస్టుకు ఒక దరఖాస్తు కూడా రాలేదని తెలిపారు.



## ప్రభుత్వ ఉద్యోగాలకు ఎన్నికైన మాజీ సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి!

అడ్డగూడూరు మార్చి 5 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన కుకునూరు జ్యోతి సురేందర్ రెడ్డి, ఇటీవల ప్రభుత్వ ఉద్యోగానికి ఎన్నిక కాబడ్డారు, వీరు రీసెంట్గా కంచనపల్లిగ్రామానికి సర్పంచ్ గా పనిచేసి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంతో కష్టపడి చదివి కస్తూర్బా గాంధీ, జూనియర్ కాలేజ్ లెక్చరర్ గా ఎన్నికై, తర్వాత క్రమంలో ఇటీవలే టీజీటీ (తెలుగు) ప్రభుత్వ ఉద్యోగానికి ఎన్నికైనారు. ఈ విషయం తెలిసి గ్రామస్తులు ఎంతో సంతోషించి అభినందించారు

## భువనగిరి పార్లమెంట్ టికెట్ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలి

**చిప్పలపల్లి మహేష్**



అడ్డగూడూరు మార్చి 05( ప్రజా జ్యోతి న్యూస్) : భువనగిరి పార్లమెంట్ టికెట్ రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు చిప్పలపల్లి మహేష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో లేకపోయినా ప్రతి కార్యకర్తకి అండగా ఉంటూ ఎవరికి, ఏ కార్యకర్తకు ఆపద కలిగినా నేనున్నానంటూ తనదైన శైలిలో సహాయం చేసి కాంగ్రెస్ పార్టీ క్యాడరు కాపాడుతూ ప్రతి కార్యకర్త గుండెల్లో ముద్ర వేసుకున్న ఘనత చామల కిరణ్ కుమార్ రెడ్డిదని అలాంటివారికి పార్లమెంట్ టికెట్ ఇచ్చినట్లైయితే పార్లమెంటు నియోజకవర్గానికి న్యాయం జరుగుతుందని, అభివృద్ధి చెందుతుందని అన్నారు. అన్ని విధాలుగా ఆలోచించి సమర్థుడైన కిరణ్ కుమార్ రెడ్డికి అధిష్టానం టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆశీస్సులు నిండుగా ఉన్నాయి. అలాగే వారికి ఏడు నియోజకవర్గాలపై పట్టుండడం వారికి టిక్కెట్ ఇస్తే ముమ్మాటికి గెలవడం ఖాయమని అన్నారు.

## వరల్డ్ కంజ్యూమర్స్ రైట్స్ జిల్లా ప్రింట్ మీడియా ఇన్చార్జి గా రమావత్ రాజు నాయక్



నాంపల్లి,మార్చి,05 (ప్రజా జ్యోతి):వరల్డ్ కంజ్యూమర్స్ రైట్స్ జిల్లా ప్రింట్ మీడియా ఇన్చార్జి గా రమావత్ రాజు నాయక్ ని ఆ సంస్థ జాతీయ చైర్మన్ బలగం పూర్ణ చందర్ గౌడ్ నియమించినట్లు రాజు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల శ్రేయస్సు కోసం,దళారీ వ్యవస్థను నిర్మూలించాలని సమాజంలోని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అదించే విధంగా ఈ వరల్డ్ కంజ్యూమర్స్ రైట్స్ పని చేస్తుందన్నారు. నాణ్యత పరమైన లోపలున్న సేవ లోపం ఉన్న వినియోగదారులకు ఏ ఇతర సమస్యలున్న తమ దృష్టికి తీసుకుని వస్తే వెన్నంటి ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా వివిధ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు.వినియోగదారుల హక్కుల గురించి మరియు చట్టాల పైన అవగాహన కల్పిస్తామన్నారు. అవకాశం కల్పించినా వరల్డ్ కంజ్యూమర్స్ రైట్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొండమల్లేపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తాం...

**దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్**



కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి మండలంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మంత్ర్య తండా, చెన్నారం, గాన్యనాయక్ తండా, వర్ధమానిగూడెం , చింతకుంట్ల ,కొర్ర తండాలలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.కేశ్యతండలో ఐదు లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్, కొండమల్లేపల్లి పట్టణంలో నల్గొండ రోడ్డులో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్ లను ప్రారంభం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక మండల పరిషత్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోలేదని, గ్రామాలను నిర్లక్ష్యపు పాలన చేసి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు. వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి అని అధికారులను ఆదేశించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలుచేస్తాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, %ూాజూ% చైర్మన్ వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు, టీపీసీసీ నాయకులు సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ లు రామవత్ జగన్ నాయక్, రాణి రాజు నాయక్, చెనగొని శివ గౌడ్, మాజీ సర్పంచులు రవి నాయక్, రాకేష్, శంకర్, శ్రీరాములు, కొర్ర రాము, రుద్రమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ లు గంధం సురేష్, యేకుల సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది శెట్టి సుధాకర్, లింగయ్య, కైసర్ ఖాన్, లాలు నాయక్, వెంకటేశ్వర్లు, కోట్ల జగదీష్, శంకర్ గౌడ్ వరికుప్పల శ్రీను, నీలం శ్రీను, వెంకటమ్మ, మధు నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

**విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు.**
**జి. దామోదర్ రెడ్డి**

నడిగూడెం ,మార్చి 5, ప్రజా జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి దామోదర్ రెడ్డి కోరారు. మంగళవారం ఖమ్మంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రావెళ్ల సీతారామయ్య లతో కలిసి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలోపు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హాజరైయేటట్లుగా మంత్రి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా న్యాయమైన డిమాండ్లను అంతకు ముందు హామీ ఇచ్చినట్లుగా సత్వరమే పరిష్కరించి పెన్షనర్లకు ఒక భరోసా కల్పించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న మూడు డీఏ లలో కనీసం రెండు డిఏలను తక్షణమే ప్రకటించాలని కోరారు. స్పందించిన మంత్రి తప్పకుండా రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరు అయ్యేటట్లు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు .కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు శ్రీ ఎర్నేని రామారావు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, హుజూర్నగర్ యూనిట్ అధ్యక్షులు చెన్నా సోమయ్య ఎం ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు....

## చింతపల్లి ఎమ్మార్వోగా పి.విజయ్ కుమార్



చింతపల్లి మార్చి 05 (ప్రజాజ్యోతి) చింతపల్లిలో ఎమ్మార్వో గా పనిచేసిన శంశుద్దీన్ సీఎం కార్యాలయానికి బదిలీ కాగా హైదరాబాద్ లోని విజిలెన్స్ విభాగంలో పనిచేసిన విజయ్ కుమార్ ఎమ్మార్వో గా బాధ్యతలు చెప్పట్టారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ కి రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

## అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

**నలుగురు నిందితులు అరెస్ట్**
**75 క్వింటాల పీడీఎస్ బియ్యం, వాహనాలు స్వాధీనం**




నాంపల్లి,మార్చి,05(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశానుసారం మంగళవారం మండలంలోని మెళ్ళవాయి గ్రామ శివారులో గల మల్లికార్జున రైస్ మిల్ నందు అక్రమంగా రేషన్ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు స్థానిక ఎస్సై లచ్చిరెడ్డి సిబ్బందితో సమన్వయంతో రైస్ మిల్ వద్దకు చేరుకొని తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రెండు వాహనాలలో తరలించడానికి సిద్దంగా ఉన్న 75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్నాయి. అనంతరం దానిపై రైస్మిల్ యజమాని విచారించారు. వీరమల్ల మల్లికార్జున్, వీరమల్ల రమేష్ ఇరువురు మండలంలోని గ్రామస్తుల నుంచి చౌక ధరలకు పిడిఎస్ బి అనే సేకరించి,ట్రాలీ ద్వారా కల్వకుర్తి, నాగర్ కర్నూల్ లోని పౌల్ట్రీ ఫారాలకు విక్రయిస్తున్నట్లు, గుర్తించి అట్టి వాహనాలను, బియ్యం స్వాధీన పరచుకున్నారు. డ్రైవర్లు తిరుపతయ్య, సంపత్ పై అలాగే రైస్ మిల్లు యజమాన్యం పై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాంపల్లి ఎస్ఐ బి.లచ్చిరెడ్డి తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా ఎవరైనా పక్కదారి పట్టిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాలనీవాసులు

**మానవత్వం చాటుకున్న లక్ష్మీదేవి కాల్వ గ్రామస్తులు**



అడ్డగూడూరు మార్చి 5 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాలువ గ్రామానికి చెందిన గుజ్జరి మధు ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలతో చనిపోవడం జరిగింది, గుజ్జరి మధు కు దహన సంస్కరణలు చేసే పరిస్థితి కూడా ఆ కుటుంబానికి లేకపోవడంతో , అదే కాలనీకి చెందిన లక్ష్మీదేవి కాలువ గ్రామస్తులు బండి ప్రమీల ఆధ్వర్యంలో కాలనీవాసులందరూ కలిసి మానవత దృక్పథంతో మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు, అనంతరం మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు సాయం చేసిన మా కాలనీవాసులందరికీ కృతజ్ఞతలు తెలిపారు, మా కుటుంబ పరిస్థితులు ఆలోచించి ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు తోచిన సహాయం చేసి చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మంద విజయ, బండి అనురాధ బండి ప్రమీల, బండి అందాలు, బండి రేణుక, పోలబోయిన అంజమ్మ, పోలబోయిన నైమిశా, మన్నె మంగమ్మ, నిమ్మల మంగమ్మ, కప్పల రమణ, కంబాల ముత్తమ్మ,కంబాల యాదమ్మ,పాక కలమ్మ, బండి మనిషా, బండి భార్గవి, దేశ బోయిన రమాదేవి, కన్నబోయిన భాగ్యమ్మ, పోలబోయిన చిన్న మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోడె వాసు



మోతె మార్చి 5 ( ప్రజాజ్యోతి ): హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ వాణిజ్య విభాగం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మోతే మండల పరిధిలోని నాగయ్య గూడెం గ్రామానికి చెందిన కోడే వాసు దేవరావు తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా పుష్పగుచ్చంతో అభినందనలు తెలుపుతున్న ఆ శాఖ అధ్యక్షుడు వెలివెల దుర్గారావు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని పటిష్టపరిచేందుకు తన వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, వివిధ పార్లమెంట్ అధ్యక్షులు, వివిధ భాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**



నల్లగొండ మార్చి 05(ప్రజాజ్యోతి): ఓటరు జాబితా శుద్ధీకరణలో భాగంగా జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె మునుగోడు మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా మునుగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ధరణి వెబ్ సైట్లో దరఖాస్తులను, ఫైళ్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి తహసిల్దార్ కు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడే ఉన్న బిఎల్ఓ లతో ముఖాముఖి మాట్లాడారు ఓటరు జాబితాలో సవరణలో భాగంగా చనిపోయిన వారి పేర్ల తొలగింపు, శాశ్వతంగా వలస వెళ్లినవారు. అలాగే చిరునామా మార్పు తదితర సవరణలన్నింటిని సరిగా చేసింది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఓటర్ జాబితా శుద్ధీకరణ చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అనంతరం గుండ్లూరి గూడెంలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, ఆర్డిఓ డి .సుబ్రహ్మణ్యం, మునుగోడు తహసిల్దార్ నరేందర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# సోమప్ప దేవాలయంలో మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ....

**జెడ్పిటిసి రాపోలు నరసింహ...**
**ఘనంగా ముస్తాబవుతున్న శివాలయం...**
**మూడు రోజులపాటు జరగనున్న జాతర..**



నేరేడుచర్ల మార్చి 05( ప్రజా జ్యోతి) సోమవారం గ్రామ పరిధిలో ఉన్న సోమప్ప దేవాలయం గత పూర్వ చరిత్రను కలిగి ఉంది ఈ దేవాలయాన్ని ఆనాటి కాకతీయులు పరిపాలనకై వస్తూ ఉండగా ఈ ప్రాంతాన్ని ఎంచుకొని మూసినది ఒడ్డున నిర్మించిన శివాలయం 1000 సంవత్సరాల చరిత్రను కలిగి ఉన్నది ఆనాడు రాజ్యస్థాపనకే వచ్చిన సామంత రాజులు కాకతీయులు శివాలయం ఏర్పాటు చేసుకొని శివుని దైవంగా ఆరాధిస్తూ రాజ్యాన్ని పరిపాలించేవారు అంత పూర్వ చరిత్ర కలిగిన ఈ శివాలయాని దర్శించుకోవడం ఎంతో పుణ్యం చేసుకున్నదిగా భక్తులు భావిస్తారు అంత పూర్వ చరిత్ర కలిగిన ఈ శివాలయం నేరేడుచర్ల మండలంలోని సోమవారం గ్రామ పరిధిలో ఉండడం గ్రామ ప్రజలకు ఎంతో సంతోషదాయకం.అయితే ఇక్కడి నుండే కాకుండా చాలా వేరేదూర ప్రాంతాల నుండి వేరే రాష్ట్రాల నుండి కూడా భక్తులు విచ్చేసి శివాలయాన్ని దర్శించుకుంటారు ఈ సందర్భంగా మహాశివరాత్రి మార్చి నెలలో మూడు రోజుల పాటు ఘనంగా ఈ ఉత్సవాల నిర్వహిస్తారు ప్రతిరోజు శివార్చనకై భక్తులు తొండపు దండాలుగా వచ్చి తమ మొక్కులను తీర్చుకుంటూ మూసి నదిలో ఉన్న గంగాదేవిని కూడా స్మరించుకుంటూ స్నానాల ఆచరించి శివమొక్కులు తీర్చుకుంటారు. ఇంత ఘన చరిత్ర కలిగిన ఈ జాతర మార్చి 08వ తారీకు నుండి 10 వ తారీకు వరకు మూడు రోజులపాటు ఘనంగా జరగనుంది వేరే ప్రాంతం ల నుండి వచ్చే భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సిబ్బంది చైర్మన్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరించిన జడ్పిటిసి రాపోలు నరసింహ మాట్లాడుతూ ఎంతో పూర్వ చరిత్ర కలిగిన ఈ శివాలయాన్ని భక్తులందరూ సందర్శించి తమ కోరికలు తీసుకోవాలని వారు భక్తులను కోరారు ఇటి కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు సీనియర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# హాలియా - యాచారం బస్సు పునరుద్ధరణ

**ఫలించిన ఎమ్మెల్యే జేవీర్ రెడ్డి కృషి**







హాలియా,మార్చి ప్రజా జ్యోతి) : హాలియా నుండి యాచారం మారేపల్లి మీదుగా నల్లగొండ వరకు పల్లె వెలుగు బస్సును పునరుద్ధించాలని తెలంగాణ హైకోర్టు ఆర్టీసీని ఆదేశించింది.గత కొన్ని సంవత్సరాలుగా హాలియా - యాచారం బస్సు కనగల్ మారేపల్లి యాచారం రామడుగు మీదుగా నైట్ హాల్ట్ బస్ సౌకర్యం ఉండేది.కాగా గత సంవత్సర కాలం నుంచి బస్సును రద్దు చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే నానా ఇబ్బందులు పడ్డారు.ఇది ఇలా ఉంటే మారేపల్లి గ్రామానికి చెందిన హోరూన్ అంజాద్ అనే హైకోర్టు న్యాయవాది నెల రోజుల క్రితం బస్సు పునరుద్ధరించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు వేశారు. తాజాగా హైకోర్టు పిటిషన్ పై స్పందించి హాలియా యాచారం బస్సును వెంటనే పునరుద్ధరించాలని ఆర్టీసీని ఆవేశించింది. అంతేకాకుండా ఆయాగ్రామాల ప్రజలు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే పలుమార్లు ఆర్టీసీ అధికారులతో చర్చించడం జరిగింది. దీంతో బస్సు పునరుద్ధరణ పై ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించడంతో పాటు హైకోర్టు ఆదేశాలతో మంగళవారం హాలియా యాచారం బస్సును పునరుద్ధరించారు.దీంతో ఆయా గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు మార్గం సుగమం అయిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది హోరున్ అంజద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణ పేదరిక నిర్మూలనలో లక్ష్యాన్ని సాధించాలి - మెప్మా పీడీ కరుణాకర్



మిర్యాలగూడ,మార్చి 05, ( ప్రజా జ్యోతి ): మెప్మా పథకం ద్వారా పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం లో ఈ ఏడాది ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరుణాకర్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని సుందరయ్య మున్సిపల్ పార్కులో మెప్మా రిసోర్స్ పర్సన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మెప్మా పరిధిలో నిర్వహిస్తున్న అన్ని విషయాల మీద సమీక్షించి,అభివృద్ధి సాధించాలని కోరారు.ఇప్పటి వరకు రిసోర్స్ పర్సన్స్ సాధించిన లక్ష్యాలు,మిగిలిన పనులు తదితర విషయాలపై సమీక్షించారు.బ్యాంకు లింకేజీ, పీఎం స్వానిధి, స్వానిధి సే సమృద్ధి, పీఎం విశ్వకర్మ పథకాల గురించి పూర్తిగా చర్చించారు. శ్రీనిధి పథకం అమరులు లో మిర్యాలగూడ పట్టణం వెనుకంజలో ఉందని, దానిని అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు. పట్టణ పరిధిలోని నివాస గృహాల యజమానులు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను బకాయిలలో వడ్డీ పై 90 శాతం రాయితీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నదని, ఈ విషయాన్ని కూడా ప్రజలందరికీ తెలియజేయాలని రిసోర్స్ పర్సన్లను కోరారు. సమావేశంలో మెప్మా డీఎంసీ శివాజీనాయక్, టిఎంసి బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఎం.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# కండువల దాత మెరుగు ఆనందంకు సత్కారం



రాజాపేట మార్చి 5 (ప్రజా జ్యోతి) శ్రీ రామకృష్ణ సాయి మందిరం కు అవసరమైన కండువాలను అందించిన రాజపేట మండల కేంద్రానికి చెందిన మెరుగు ఆనందం ను సోమవారం రాత్రి సత్కరించి అభినందించారు. మర్కుకు ఆశ్రమ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం, ఏకాదశి పర్వదినం రోజున ప్రత్యేక పూజలు భజనలు నగర సంకీర్తన నిర్వహించే భక్తుల కోసం ధరించేందుకు అవసరమైన కండువాలను దాతృత్వంతో అందజేసి తన సేవ దయాగుణంను చాటుకున్నాడని మార్త జగదీశ్వర్ అభినందిస్తూ సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. పబ్బోజు శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, చట్లపల్లి శ్రీధర్, ఊట్కూరి అశోక్ గౌడ్, ఉప్పల నరసింహులు, కందుకూరు నాగరాజు, ఇమ్మడి శ్రీనివాసులు, బిజ్జాల నరసింహులు, ఉప్పల రమేష్, నాళ్ల శేఖర్, మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, పెద్ది సంతోష్ కుమార్, బిర్రు శ్రీనివాసులు, ఆడెపు ఈశ్వరమ్మ, శ్రీశైలం, బెజుగం చంద్రశేఖర్, పబ్బోజు రాధమ్మ, గౌటే బాలరాజు, బుడుమ సత్యనారాయణ, బిర్రు భాగ్యలక్ష్మి, ఉప్పల స్వప్న, ఆడెపు శేఖర్, మెరుగు ఆనందం, కూనూరు బిక్షపతి, భద్రప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనం చేసే తీర్థ ప్రసాదంలో అందించారు.

# పిఎసిఎస్ చైర్మన్ గా కొల్లు రామారావు ఏకగ్రీవ ఎన్నిక



నడిగూడెం, మార్చి 5, ప్రజా జ్యోతి: నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కొల్లు రామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కోఆపరేటివ్ అధికారి పద్మ తెలిపారు. మంగళవారం వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సంఘం చైర్మన్ ఎన్నికకు ఉదయం 11 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్ ద్వారా షెడ్యూల్ వెలువడిన అనంతరం ఏర్పాటు చేసిన సంఘ డైరెక్టర్ ల సమావేశంలో చైర్మన్ అభ్యర్థి గా కొల్లు రామారావు నామినేషన్ వేయగా డైరెక్టర్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి ప్రతిపాదించడంతో, డైరెక్టర్ భూమా పద్మ బలపరిచారు. నామినేషన్ పరిశీలించిన అనంతరం చైర్మన్ పదవికి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయటంతో కొల్లు రామారావు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ప్రకటించి నియామక పత్రం అందజేశారు.నూతన చైర్మన్ గా ఎన్నికైన కొల్లు రామారావు పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, అభినందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకౌంటెంట్ కే పద్మజ, సంఘ డైరెక్టర్లు, సీఈఓ ఎలమందరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నాంపల్లి,మార్చి,05(ప్రజాజ్యోతి):మండలంలోని నేవిల్లగూడం గ్రామ పరిధిలోని అంగన్వాడి సెంటర్లో మార్చి8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి లింగ



వివక్షతపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అంగన్వాడి సూపర్వైజర్ పలు విషయాల మీద అవగాహన కల్పించాలి. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి, టీచర్ విజయ, గ్రామ కార్యదర్శి గంట సంధ్య, ఆశ వర్కర్లు జ్యోతి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పీఆర్ఓగా మిర్యాలగూడ మండల వాసి వి.శ్రీనివాస్ రావు నియామకం



మిర్యాలగూడ,మార్చి 05, ( ప్రజా జ్యోతి ):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంబంధాల అధికారి (పీఆర్వో)గా సీనియర్ జర్నలిస్ట్ వి.శ్రీనివాసరావు (విఎస్ఆర్) నియమితులయ్యారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు మంగళవారం వెలువడ్డాయి. గత 20 యేళ్లు గా జర్నలిస్టు వృత్తిలో శ్రీనివాస్ ఉన్నారు. ఈటీవీ, మహా న్యూస్, బిగ్ టీవీ తో పాటు పలు మీడియా సంస్థ ల లో రిపోర్టర్, ప్రజెంటేటర్ గా శ్రీనివాస్ పని చేశారు. శ్రీనివాస్ స్వస్థలం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామం. ఆయన నియామకం పై గ్రామస్థులు,మిర్యాలగూడ జర్నలిస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




మిర్యాలగూడ, మార్చి 05, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోడీ ప్రభుత్వం తెలంగాణకి ఇచ్చిన హామీలో భాగంగా నిర్మాణం జరుపుకుంటున్న నేషనల్ హైవే -167( జడ్చర్ల టు కోదాడ ) పరిధిలో కోదాడ టు మిర్యాలగూడ వరకు 47 కిలోమీటర్ల మేర ప్రత్యేక నిధులతో నిర్మాణం చేయడం జరిగిందని, మిర్యాలగూడ ప్రజలకు అవాంతరాలు లేకుండా తక్కువ ఖర్చుతో వేగవంతమైన ప్రయాణం చేసేలా అద్భుతమైన రోడ్డు నిర్మాణం చేసిన మోడీ కి మిర్యాలగూడ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్ కుమార్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్ నాయక్, బిజెపి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత,బిజెపి రాష్ట్ర నాయకులు బంటు సైదులు, బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ,చిల్లంచర్ల అభి, పెదమాం భరత్,నవీన్,అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## నిరుపయోగంగా బస్సు షెల్టర్లు

**ఎండలో బస్సు కోసం పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు.**

**సర్వీసు రోడ్డులో బస్సు వెళ్లకపోవడమే కారణం.**

మునగాల మార్చ్ 5 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ ముందు ఉన్న బస్సు షెల్టర్ నిరుపయోగంగా ఉండడంతో అనేక రకాల అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతుందని ప్రయాణికులు అంటున్నారు. కోదాడ నుండి సూర్యాపేట వెళ్లే పల్లె వెలుగు బస్సు గవర్నమెంట్ హాస్పిటల్ వరకు రాగానే హైవే వైపు వెళ్లడంతో కూతవేటు దూరంలో ఉన్న బస్సు షెల్టర్ నిరుపయోగంగా మారింది. ఇదిలా ఉండగా హైవే వైపు బస్సు వెళ్లడంతో ప్రయాణికులు బస్సు షెల్టర్ కంటే ముందుగా ఎండలో నిలబడి వస్తుంది అని ప్రయాణికులు అంటున్నారు. వెంటనే జిఎంఆర్ , ఆర్టీసీ వారు పల్లె వెలుగు బస్సులను సర్వీసు రోడ్డులో నడిచే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. అదేవిధంగా జిఎంఆర్ వారు గణపవరం క్రాస్ రోడ్డులో ప్రయాణికులు బస్సు కోసం వేచి ఉండే సమయంలో ఎండకు ఉండడం వానాకాలంలో వానకు ఉండడం చాలా ఇబ్బందిగా ఉండటం వలన వెంటనే అక్కడ ఒక బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.




# రాజపేట గ్రామస్తుల గస్తీలు అభినందిన

**ఎస్ఐ సుధాకర్ రెడ్డీ**



రాజపేట, మార్చి 5 (ప్రజా జ్యోతి)రాజపేట మండలంలోని అన్ని గ్రామాలలో దొంగతనాల నివారణకు గ్రామస్తులు గస్తీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రాజపేట పట్టణంలో గస్తీ తిరుగుతున్న యువత ను మంగళవారం ఎస్సై సుధాకర్ రెడ్డీ వారిని అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.బైకుల దొంగతనాలు, పశువుల దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు జరుగు తున్నాయని, ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా ఇంటి పక్క వారికి మరియు పోలీసు శాఖ వారికి సమాచారం ఇవ్వాలని, ఇంటి వైపు గస్తీ తిరుగుతామన్నారు. షాపులు ఉన్నవాళ్లు ఎట్టి పరిస్థితిలోనూ క్యాష్ కౌంటర్లు డబ్బు, విలువైన వస్తువులు ఉంచకూడదన్నారు. షాపు యజమానులు షాపు బయట లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు . అప్రమత్తంగా ఉండాలని, ఇంటి వద్ద లేదా మహిళలు పొలాల వద్ద ఉన్నప్పుడు అపరిచిత వ్యక్తులు అడ్రస్ అడగడానికి లేదా మరేదైనా పని ఉంది అంటూ ఒంటరి మహిళల దగ్గరకు వచ్చి మెడలో గొలుసులు లాక్కొని వెళ్లే ప్రయత్నం చేస్తారన్నారు. పరిచయం లేని వ్యక్తులు టీవీ రిపేర్ అని ఇంటర్నెట్ కనెక్షన్ అని ఇల్లు అద్దెకు కావాలని వస్తారు వారి విషయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు . ఈ మధ్యకాలంలో పిల్లల్ని ఎత్తుకుపోతున్నారని అక్కడక్కడ వార్తలు వస్తున్నాయని, రాత్రివేళ ఎవరైనా తెలిసినా వాళ్లు పిలిచినట్టు పిలిచిన తొందరపడి డోర్ తెరవొద్దన్నారు. ఈ క్రమంలో రాజాపేట మండల గ్రామాలలో గత కొన్ని రోజులుగా గ్రామ యువత, ప్రజానీకం ఏ విధంగానైతే రాత్రి పూట గ్రామాలలో దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వహిస్తున్నారో అదే మాదిరిగా ఈరోజు కూడా గస్తీ చేయాలని కోరారు.కొన్ని రోజులు మనం ఇలాగే చేసినట్లయితే ఎలాంటి నేరములు జరగకుండా నిరోధించగలమన్నారు . గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తి కనిపించినట్లయితే ఆపి వారి యొక్క పూర్తి వివరాలు తెలుసుకొని, ఏదైనా అనుమానం కలిగినట్లయితే వెంటనే సమాచారం పోలీసులకు అందించాలన్నారు.

## పెద్ద మసీదు దుకాణ సముదాయం బహిరంగ వేలం వేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**లోకాయుక్త కోర్టు ఉత్తర్వుల మేరకు బహిరంగ వేలం వేయాలి..**

**సయ్యద్ బషీ రుద్దిన్**

కోదాడ టౌన్ మార్చి 5 (ప్రజా జ్యోతి): లోకాయుక్త కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు కోదాడ పెద్ద మసీదు దుకాణ సముదాయం బహిరంగ వేలం వేయాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ మంగళవారం హైదరాబాదులో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 2022 నవంబర్లో లోకాయుక్త కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని ఆ ఉత్తర్వులను వక్ఫ్ బోర్డు కు రిజిస్టర్ పోస్టు ద్వారా అందజేశానని తెలిపారు కోర్టు ఉత్తర్వులు ఇచ్చి ఏడాదిన్నర అవుతున్న నేటి వరకు వేలం వేసేందుకు చర్యలు చేపట్టలేదని ప్రజావాణి ఫిర్యాదులు ఆయన పేర్కొన్నారు గత 25 ఏళ్లుగా కొందరు నామమాత్రపు అద్దెలు చెల్లిస్తూ వక్ఫ్ బోర్డు ఆదాయానికి గండి కొడుతున్నారని ఆయన పేర్కొన్నారు అధికారులు ప్రజావాణి ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## బ్యాంకులు అందించే పథకాలను వినియోగించుకోవాలి

**ఆర్బీఐ ఆర్డి కే.నిఖిల**

**చేనేత స్టాళ్ల సందర్శన**




భూదాన్ పోచంపల్లి, మార్చ్ 05 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని టై ఆండ్ డై ఫంక్షన్ హాల్లో మంగళవారం లీడ్ బ్యాంకు యాదాద్రి ఆధ్వర్యంలో వివిధ బ్యాంకుల సౌజన్యంతో చేనేత కార్మికులు చిన్న సూక్ష్మ మధ్యతర పరిశ్రమల వ్యాపారులతో బ్యాంకులోని వివిధ పథకాలలో లబ్ధిపొందే విధంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ అధ్యక్షతన ఆర్బీఐ ఆర్డి కే.నిఖిల, ఆర్బీఐ డిజిఎం టీ.జగదీష్, ఆర్బీఐ ఎంజిఎస్ గోమతి హాజరయ్యారు. చిన్న తరహా పారిశ్రామికులు ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను సందర్శించారు. ఈ సమావేశంలో చేనేత కార్మికులు బ్యాంకుల్లో రుణాలు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమలకు చెందిన వ్యాపారులు రుణాలు పొందడంతో పాటు డిజిటలేషన్ బ్యాంకు పై అవగాహన కల్పించారు. వ్యాపారి అభివృద్ధిలో రుణాలను అందించేందుకు బ్యాంకులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయని ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ వి. శ్రీనివాసరావు ఎస్బిఐ డిఎం ఖరీమున్నీసా గాబ్ రీ, సమర్పణ ఏబీఆర్. డీడీఎమ్ వినాగ్ కుమార్ ఆర్బీఐ ఎల్బిఓ వైభవ్ వ్యాస్ లీడ్ బ్యాంక్ మేనేజర్ పవన్ కీర్తి ఆర్బీఐ అధికారిణి తాన్యా సంగ్మా తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ చోరీ....

**నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు....**



దేవరకొండ మార్చి 05( ప్రజా జ్యోతి): దేవరకొండ పట్టణంలో ఫిబ్రవరి 19న మార్కెట్ యాడ్ సమీపంలో ఉన్న ట్రాక్టర్ను మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల గణేష్ దొంగలించడం జరిగింది దొంగిలించిన ట్రాక్టర్ ను ఆలియా సమీపంలో ఉన్న రైస్ మిల్లులో దాచడం జరిగింది తన సొంత డాక్టర్ అంటూ కొంత కాలం గడిపాడు. దొంగిలించిన ట్రాక్టర్ కేసు నమోదు కావడంతో సీఐ నరసింహులు దర్యాప్తు చేపట్టగా నిందితుడు గణేష్ హాలియా సమీపంలో పులిమల గ్రామంలో ఆటో నడుపుతూ ఉండగా పోలీసులకు పట్టుబడ్డాడు అతడు ట్రాక్టర్ ఎక్కడుందో సమాచారం ఇవ్వడంతో ట్రాక్టరు అండ్ ట్రాలీని పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. వెంటనే నిందితుడిని అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగింది అని సీఐ నరసింహులు ప్రకటనలో తెలిపారు కేస్ దర్యాప్తులో సహకరించిన కానిస్టేబుల్ తిరుపతయ్య హొంగార్డు సింహాద్రి, మరియు రాజారామ్ శంకర్ యాదయ్యలను సిఐ నరసింహులు అభినందించారు.

## కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా


**కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్**

కోదాడ టౌన్ మార్చి 5 (ప్రజా జ్యోతి): కోదాడ కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లో కేఆర్ డిగ్రీ కళాశాలలో సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం నాగు కళాశాల మైదానం నుండి స్పోర్ట్స్ బ్లాక్ కు వెళ్లేందుకు కాంక్రీట్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన చైర్ పర్సన్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ రమాదేవి కౌన్సిలర్ కైలాస్వామి నాయక్, అధ్యాపకులు శ్రీనివాస చారి,నిర్మలా కుమారి ఏవో మాధవి, లైబ్రరియన్ యాకోబు ఉన్నారు



# రాచకొండలో ఒకేసారి శివరాత్రి, ఉరుసు ఉత్సవాలు

## రాచకొండలో ప్రారంభం కానున్న భక్తుల సందడి


సంస్థాన్ నారాయణపురం, మార్చి 05, (ప్రజాజ్యోతి) : ఏడు వందల సంవత్సరాల పైబడి చరిత్ర కలిగిన రాచకొండలో హజ్రత్ గాలి షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఒకవైపు, స్వయంభు శంభు లింగేశ్వర స్వామి(శివాలయం) శివరాత్రి ఉత్సవాలు మరోవైపు జరగనున్నాయి. ఈనెల 6 నుంచి పదవ తేదీ వరకు ఉరుసు, ఈనెల 8 నుంచి 10 వరకు శివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఎంతో ప్రాసస్తి కలిగిన ఈ రెండు ఉత్సవాలు రాచకొండ లో ఒకేసారి జరుగుతూ వస్తున్నాయి. శివరాత్రి సమయంలోనే ఉరుసు ఉత్సవాలు నిర్వహించడం గత వందల ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్నది. హిందూ ముస్లింల ఐక్యతకు ఈ ఉత్సవాలు నిదర్శనంగా నిలుస్తూ వస్తున్నాయి. ఉత్సవాలకు హైదరాబాద్, నల్లగొండ, రంగారెడ్డి ,యాదాద్రి భువనగిరి, మహబూబ్నగర్ వంటి జిల్లాల నుంచి కూడా భక్తులు వేల సంఖ్యలో పాల్గొనడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఉరుసు ఉత్సవాలలో భక్తులు దర్గాలో ప్రార్థనలు చేస్తారు. శివరాత్రి ఉత్సవాలలో భారీ శివలింగం వద్ద భక్తులు ఉపవాసంతో వచ్చి దీక్షలతో పూజలు నిర్వహిస్తారు. ఈ రెండు దేవాలయాలు సైతం పక్క పక్కనే ఉండడం విశేషం.

### రాచకొండను పాలించిన పద్మనాభ నాయకులు

రేచర్ల పద్మనాభ నాయకులు కాకతీయ రాజుల సామంతులుగా, స్వతంత్రులుగాను వ్యవహరించి రాచకొండ, దేవరకొండ రాజ్యాలను 12 1210 నుంచి 1470 వరకు సుమారు 260 సంవత్సరాలు పరిపాలించారు. స్వతంత్రులుగా 1361 నుంచి 110 పరిపాలించినట్లు శాసనాలను బట్టి తెలుస్తుంది. వీరిలో అత్యంత బలమైన రాజుగా సింగభూపాలుడు పరిపాలించినట్లుగా చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఒకానొక దశలో ఇప్పటి తెలంగాణ ప్రాంతం మొత్తాన్ని పరిపాలించినట్టు తెలుస్తుంది. నాడు పటిష్టమైన రాజ్య నిర్మాణంలో భాగంగా రాచకొండలో గిరి దుర్గాలను నిర్మించారు. శత్రుదుర్భేరిద్యంగా ఎత్తైన రాతి గోడలతో రాజ్యాన్ని నిర్మించి ప్రజల కోసం చెరువులు నీటి కొలను తటాకాలను తవ్వించినట్లు తెలుస్తుంది. సుమారు 100 చెరువుల వరకు ఒక్క రాచకొండ ప్రాంతం పుట్టలలోనే తవ్వించి వ్యవసాయం , ఏనుగులు, గుర్రాలు ,పశువులు, మేకలు, గొర్రెలను పెంచుకున్నట్లు తెలుస్తుంది. అత్యంత సంపన్న రాజ్యాంగ విలసిల్లిన రాచకొండ ప్రాంతంలో నాటి రాజులు అనేక దేవాలయాలను నిర్మించారు. పూర్తిగా రాతి కట్టడాలతోనే నిర్మించిన ఈ దేవాలయాలు వందల సంవత్సరాల కాలంలో వచ్చిన ప్రకృతి వైపరీత్యాల వల్ల అనేకం శిథిలవస్థకు చేరుకున్నాయి. గుప్తనిధుల వేటగాళు సైతం ఈ దేవాలయాలను పురాతన కట్టడాలను ధ్వంసం చేశారు. అలాంటి వాటి కోవలోనిదే ప్రస్తుత శివలింగం కూడా ఉన్నది. వందల ఏళ్లు గడిచిన తర్వాత తవ్వకాల్లో బయటపడిన ఈ భారీ శివలింగం ప్రస్తుతం భక్తులకు ఆరాధ్య దైవం గా మారింది. ఇటీవల రాచకొండ రాజ్యం లో ఏర్పాటు చేసిన ఆదిపరాశక్తి విగ్రహం సైతం బయటపడింది. ఆ విగ్రహం నాలుగు నాలుగు చేతులు కలిగిన ఈ దేవతా మూర్తి విగ్రహం పైన పుట్ట పెరిగిపోయింది. ఇటీవల సగం వరకు పుట్ట మట్టి తొలగడంతో సగం విగ్రహం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇలాంటి అనేక విగ్రహాలు దేవాలయాలు రాచకొండ పట్టణంలో అనేకం బయటపడుతూనే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వమైనా ఈ రాచకొండ పట్టణాన్ని అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రంగా విస్తరింప చేయాలని భక్తులు కోరుతున్నారు.



## ఎల్ఆర్ఎస్ రద్దు ఏమైంది : ఉప్పు కృష్ణ

చౌటుప్పల్ మార్చి 5 ( ప్రజా జ్యోతి ) ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేస్తామన్నా కాంగ్రెస్ హామీ ఏమైందని బిఆరెస్ యువజన నాయకుడు ఉప్పు కృష్ణ ప్రశ్నించారు.మంగళవారం చౌటుప్పల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ను రద్దు చేస్తామన్న ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, మంత్రి సీతక్కల మాటలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ రూపంలో పన్నులను వసూలు చేస్తుందని ఆరోపించారు.ఎల్ఆర్ఎస్ తో ఒక్కొక్క కుటుంబం పై లక్ష రూపాయల భారం పడుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మాట ప్రకారం 25 లక్షల కుటుంబాలకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని డిమాండ్ చేశారు.



## అర్హులైన వారు ప్రజా పాలన సేవా కేంద్రాలను వినియోగించుకోవాలి.

### మునగాల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు బెజవాడ గోవర్ధన్

మునగాల మార్చి 5 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి, గృహలక్ష్మి ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను సవరణ చేసుకునేందుకు మరియు నూతనంగా దరఖాస్తు చేసుకునేటందుకు మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మునగాల మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బెజవాడ గోవర్ధన్ అన్నారు.

## సోమవారం గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

### జడ్పిటిసి రాపోలు నర్సింహా..

నేరేడుచర్ల, మార్చి 05(ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు మరియు హుజూర్నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కెప్టెన్ నల్లమద ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో సోమవారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎన్ నుండి మంజూరైన 35 లక్షలు తో సీ.సీ రోడ్డు పనులు మరియు డ్రైనేజీ పనులను ప్రారంభించిన జడ్పిటిసి రాపోలు నర్సయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోటి సాధ్యమన్నారు. కోరిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి మండల ప్రజలు పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాపోలు నర్సయ్య, రామారావు . పెద్దలు రహీముద్దీన్ . గ్రామ మైనార్టీ అధ్యక్షుడు బుజ్జయ్య . గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ మండల ప్రధాన కార్యదర్శి పెద్దపంగ అజయ్ మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## నర్సరి మరియు ఐ హెచ్ ఎల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి

మునగాల మార్చి 5 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని నర్సింహుల గూడెం గ్రామ పంచాయతీలోని నర్సరి మరియు ఐ హెచ్ ఎల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా అదనపు గ్రామీనాభివృద్ధి అధికారి బి. శిరీష. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాల సమయం కావున మొక్కలకి నీరు పోసి మొక్కలను కాపాడాలని ఆమె అన్నారు.